


# అడల్ట్స్ ఓన్లీ!

# అమృతం

ఎస్. శివనాగేశ్వరరావు



స్కూటర్ డ్రయివ్ చేస్తున్న మాధవ్ దృష్టి చేతికున్న రిస్ట్‌వాచ్‌మీద పడింది. సమయం ఆరు దయింది. అరగంట క్రితం వరకు ఎంతో ప్రశాంతంగా ఉన్న వాతావరణం ఒక్కసారిగా మేఘావృతమై సాయం వేళే చీకట్లు కమ్ముకున్నాయి. ఏ క్షణమైనా కుంభవృష్టి కురిసేట్లు ఉంది.

''సిటీ చేరడానికి ఇంకా యాభైకిలోమీటర్లు ప్రయాణం చేయాలి. రెయిన్‌కోటు కూడా లేదు. వర్షం పడితే కష్టమే!'' అనుకున్నాడు మాధవ్.

అతను వర్షం గురించి ఆలోచిస్తున్న క్షణానే ఓ వానచినుకు అతని నుదుటిని చల్లగా ముద్దాడింది. మాధవ్ స్కూటర్ వేగం పెంచాడు. చినుకు చినుకుగా మొదలైన వాన క్షణాల్లోనే పెనువానగా రూపు దాల్చింది.

అప్పటికే మాధవ్ తడిసిపోయాడు. స్కూటర్ రెండు మూడు చోట్ల స్కిడ్ కాబోయింది. మరిక సాహసం చేస్తే ప్రమాదమని భావించిన మాధవ్ షెల్టర్ కోసం చూసాడు. నేషనల్ హైవేకి ప్రక్కనే ఓ కాలనీ కనిపించింది. ఆ కాలనీకి కాస్తంత దూరంగా....అతనికి సమీపంగా ఓ చిన్న బంగ్లా కనిపించింది.

అతను బంగ్లా సమీపాన స్కూటర్ ఆపి స్టాండ్ వేసాడు. గేటు తెరిచి లోనికి అడుగిడుతూ 'అనుమతి లేకుండా ప్రవేశించడం తప్పేమో!' అనుకున్నాడు. కానీ జోరున కురిసే వాన వలన తప్పొప్పుల ఆలోచన మాని లోనికి నడిచాడు.

సన్‌షేడ్ క్రింద నిలబడి జేబులోంచి కర్చీఫ్ తీసాడు. అది కూడా తడిసిపోయింది. దాన్ని పిండి తల తుడుచుకున్నాడు. గ్లాస్‌విండో లోంచి...లోన ఎవరో టి.వి చూస్తున్నట్లు అస్పష్టంగా కనిపించింది. మాధవ్‌కి చలిగా అనిపించింది. 'కాలింగ్ బెల్ నొక్కి లోనవాళ్ళను పిలిస్తే ఎలా ఉంటుంది?' అన్న ఆలోచన వచ్చింది.

కానీ అతనికి ఎవర్నీ అభ్యర్థించడం ఇష్టముండదు. అందుకే ఆ ఆలోచన విరమించుకున్నాడు.

బంగ్లాముందున్న ఖాళీ జాగాలో రకరకాల పూలమొక్కలు వానలో తడుస్తూ పులకరించిపోతున్నట్లు సన్నగా ఊగుతున్నాయి.

ఆ పూల అందాలను చూస్తూ వాటిని శ్రద్ధగా పెంచిన యజమానురాలి అభిరుచిని మనసులో మెచ్చుకున్నాడు.

అయిదున్నరకే పూర్తిగా చీకటి పడింది. అంతలో బయటి లైటు వెలిగింది. మరో అయిదు నిముషాలకు తలుపు తెరుచుకుని ఓ యువతి బయటకు వచ్చింది. ఒకేసారి ఆమె కళ్ళు....మాధవ్ కళ్ళు కలుసుకున్నాయి. ఆ యువతి సౌందర్యానికి మాధవ్ కళ్ళు సంభ్రమంతో పెద్దవయ్యాయి.

అతని కన్నుల్లోని సంభ్రమాన్ని ఆమె చురుకైన కళ్ళు ఇట్టే పసిగట్టేసాయి. మరుక్షణం వాటిల్లో గర్వచిహ్నాలు క్షణం మెదిలి మెరుపులా మాయమయ్యాయి.

ఆమె తన వంక ప్రశ్నార్థకంగా చూడడంతో ''సిటీకి వెళ్ళాలి. మధ్యలో వాన మొదలైంది. రెయిన్ కోటు లేదు. అందుకే ఇక్కడ ఆగాను'' అన్నాడు మాధవ్.

గేటు బయటి స్కూటర్, తడిసిన మాధవ్‌ని చూసి ఆమె పరిస్థితి అర్థం చేసుకుంది. ''కమిన్ ప్లీజ్'' అని లోనికి నడిచింది. మాధవ్ తటపటాయింపుగా అక్కడే నిలబడిపోయాడు. తలతిప్పి చూసిన ఆ యువతి, అతను తన వెంట రాకపోవడం గమనించి వెనక్కు తిరిగి నాలుగడుగులేసి ''లోనికి రమ్మని ఆహ్వానించినా రారేం?'' అంది.

''ఫర్లేదు. పది నిముషాల్లో వాన తగ్గిపోతుంది. వెళ్ళిపోతాను. మీకు అనవసరపు శ్రమ ఇవ్వడం నాకిష్టం లేదు'' అన్నాడు మాధవ్.


ఆమె మధురంగా నవ్వింది. ''నేనే మీ ఇంటి

**నవరసాల్లో శృంగారానిది మొదటి స్థానం! ఈ చరాచర సృష్టి అంతా శృంగార రసాధిదేవత వరప్రసాదం. మన దైనందిన జీవితంలో విడదీయ లేని బంధంగల శృంగార రసాన్ని ఆ గౌరవంతోనే చూడాలిగానీ మలినం ఆపాదించకూడదు. అలసి సొలసి ఇల్లు చేరిన పతితలకో వెన్నెల జల్లు!**

ముందు..ఇలా..వానలో తడుస్తూ నిలబడితే మీరు చూస్తూ ఊరుకుంటారా? లేక లోనికి ఆహ్వానిస్తారా?'' అని ప్రశ్నించింది.

మాధవ్ చిన్నగా నవ్వి ''లోనికి ఆహ్వానిస్తాను'' అన్నాడు. ''నేను చేస్తున్నదీ అదే! ప్లీజ్ కమిన్'' అంది. మాధవ్‌కి మరిక లోనికి నడవక తప్పలేదు.

ఆమె లోపల్నుంచి ఓ లుంగీ, టవల్ తెచ్చి అందించి ''తడిసిన బట్టలు ఫ్యాన్ క్రింద ఆరబెడదాం. మార్చుకోండి'' అంది.




ఆమె ఎదురుగా బట్టలు మార్చుకోవడానికి అతను ఇబ్బందిగా ఫీలయ్యాడు. అది గమనించిన ఆమె పెదవులు చిన్నగా విచ్చుకున్నాయి. అక్కడ నుంచి తప్పుకుంది.

మాధవ్ తడిసిన బట్టలు విప్పి పొడి లుంగీ కట్టుకున్నాడు. టవల్‌తో ఒళ్ళు తుడుచుకుంటూ ఉండగా ఆ యువతి టీ కప్పుతో ప్రత్యక్షమయింది.

గులాబీరంగు చీరెలో ఉన్న అందాలరాశిని చూస్తుంటే బయట వానలో తడుస్తూ గాలికి ఊగుతున్న గులాబీలు గుర్తుకొచ్చాయి. 'లవ్లీగాళ్' అనుకోకుండా ఉండలేకపోయాడు మాధవ్.

ఆమె దృష్టి అనాచ్ఛాదితంగా ఉన్న అతని ఛాతీమీద పడింది. గుబురుగా ఉన్న జుట్టు సెక్సీగా అనిపించి ఆమె గుండెలో అలజడి రేగింది. ఆమె చూపు ఎక్కడ పడిందో గమనించిన మాధవ్‌కి గర్వంగా అనిపించింది. అతనికి తెలీకుండానే అతని చూపు ఆమె ఎదపొంగులమీద పడింది. అవి మనోహరంగా...మహోన్నతంగానూ ఉన్నాయి.

అతని తీక్షణ దృక్కుకు ఆమె కలవరపడింది. ఆమె బుగ్గలు ఎర్రబడ్డాయి. ''అలా నిల్చుండిపోయారు. ప్లీజ్ కూర్చోండి'' అని సోఫా చూపించింది. ఆమె టీ కప్పు అందిస్తూ ''నన్ను పరిచయం చేసుకోనే లేదు. నా పేరు హారిక'' అంది. 'నైస్ టు మీ ట్యూ! ఐయామ్ వేణుమాధవ్'' పరిచయం చేసుకున్నాడు.

ఆమె చనువుగా అతని ప్రక్కనున్న సోఫాలో కూర్చుంటూ ''ఏం చేస్తుంటారు?'' అని అడిగింది. ''హౌస్ సర్జన్ అయింది. చదువా? ప్రాక్టీసా? అన్నది ఇంకా తేలలేదు.'' అన్నాడు మాధవ్. ''ఐ.సీ..అయితే మీరు డాక్టర్ గారన్నమాట'' అంది హారిక అతని వంక పరీక్షగా చూస్తూ.

అతను టీ కప్పు క్రింద పెడుతూ ''టీ బావుంది'' అన్నాడు. ఆమె సూటిగా చూసేసరికి అతను తడబాటుగా దృష్టిమరల్చాడు. అతనిమాట తీరు, కదలికలు చూస్తుంటే మనిషి మహా మంచివాడని అర్థమైపోతూనే ఉంది. అతని మొహమాటం చూస్తే హారిక్కి అతన్ని ఆట పట్టించాలనిపించింది.

''నాకంటే బావుందా?'' అంది. ఆమె చొరవ తీసుకుంటున్నట్లు మాధవ్‌కి అర్థమైంది.

''ఇంట్లో ఎవరూ లేరా?'' అని అడిగాడు.

''భయం వేస్తున్నదా?'' అల్లరిగా నవ్వింది హారిక.

''భయం కాదు..జస్ట్ తెలుసుకోవడానికి'' అన్నాడు మాధవ్.

''అమ్మా, నాన్నా పెళ్ళికని వెళ్ళారు. ఒంటరిగా ఉండడం మించి బోర్ ఏముంది? దేవుడు కరుణించి మీ కంపెనీ భాగ్యం కలిగించాడు. ఏమంటారు?'' అంది హారిక.

అతనామెవంక సాలోచనగా చూసాడు. హారిక కళ్ళు అల్లరిగా నవ్వుతున్నాయి. ఆ కళ్ళల్లో గొప్ప మెరుపుంది.

ఆమె కాలుమీద కాలు వేసుక్కూర్చుంది. ఆమె పాదం అంచు అతని పాదాన్ని తాకీ తాకనట్లు తాకుతున్నది.

వానకు గాలి తోడయినట్లుంది. బయటినుంచి హోరునగాలి శబ్దం వినిపిస్తున్నది. అంతలో కరెంట్ పోయి గదిలో గాఢాంధకారం ఆవరించింది.

హారిక హృదయంలో అలజడి పెరిగింది. ఒక చిలిపి తలపు క్షణంలో తనువంతా విషంలా పాకింది. బయట లోన..చల్లగాలి..చీకటి..సరసన అందమైన యువకుడు..ఆమె కోరికను నిగ్రహించుకోలేక సోఫాలోంచి పైకి లేచింది.

అది గమనించిన మాధవ్ ఆమె కేండిల్ వెలిగించడానికి లేచిందనుకున్నాడు. హారిక నెమ్మదిగా తలుపు దగ్గరకు వెళ్ళి చప్పుడు కాకుండా తలుపునకు గడియ పెట్టింది. మెల్లగా వచ్చి మాధవ్ ఒడిలో కూర్చుంది.

మరుక్షణం మాధవ్ హృదయ స్పందన పెరిగింది. పూవులాంటి ఆమె మేని మృదుత్వం అతనిలో కోరిక రేపింది. ఆమె దగ్గర నుంచి వస్తూన్న పూలవాసన అతనికి పిచ్చెక్కించింది.

ఆమె, అతన్ని పెనవేసుకుపోతూ 'అమృతం ఇవ్వనా!' అంది. మాధవ్ సమాధానం ఇవ్వలేదు. హారిక తన పెదవులతో, మాధవ్ పెదవులు అందుకుంది. మాధవ్‌కి తను కంట్రోల్ తప్పుతున్నట్టు తెలుస్తూనే ఉంది. అతనామె అధరామృతం జుర్రుకున్నాడు.

ఓ క్షణం తరువాత ఇరువురి పెదవులు విడివడ్డాయి. అతను మైకం నుంచి తేరుకుంటూ ''నా కిష్టం లేదు'' అని గొణిగాడు. ''అమృతం రుచి తెలిసింది. తృప్తిగా త్రాగనివ్వండి'' హారిక తీగెలా అతన్ని అల్లుకుపోయింది.

ఆమె వక్షద్వయం అతన్ని హత్తుకుని కవ్వించాయి. అంత పరమ చలికి ఒణికిన అతని శరీరంలో వేడి రాజుకుంది. అతనికి తెలీకుండగానే ఆమె చుట్టూ అతని చేతులు బిగుసుకున్నాయి.

అతనిలో వచ్చిన మార్పు హారిక్కి తెలిసిపోయింది. ఆమె పైకి లేచి అతన్ని బెడ్ రూమ్‌లోకి తీసుకుపోయింది. ఎమర్జన్సీ లైటు వెలుతుర్లో ఆమె వలువలు విడుస్తుంటే పాలరాతి శిల్పం

## A జోక్స్

### డబ్బుల్లేవ్

సినిమా థియేటర్‌లో సినిమా మైమరచి చూస్తున్న భార్యతో-

''ఏమేవ్! నీ ప్రక్క సీటులో కూర్చున్నతను నీ జాకెట్‌లో డబ్బులు తీస్తున్నట్టున్నాడు చూడు'' - అన్నాడు భర్త.

''అబ్బ! అందులో డబ్బులు లేవుగానీ మీరూరుకోండి. నన్ను సినిమా చూడనివ్వండి'' కోపంగా అందా భార్య.

-తిరుమలరాజు రఘువర్మ (దేవుపల్లి)

★★★

### అలవాటు

శోభనం రాత్రి భార్యాభర్తలు ఇద్దరూ బెడ్‌పైకి చేరి సరసాలాడుకుంటున్నారు. కొంతసేపటి తర్వాత...

''రాధా! ఇక లైట్ తీసేయనా?'' అడిగాడు భర్త.

''అబ్బే వద్దండీ! నాకిలాగే అలవాటు'' నోరు జారిందా భార్య.

-శ్రీనివాస్ వల్లాల (విఠలాపురం)

# పుస్తక సమీక్ష

## మొలక

**రచన: శివాజీ**

**సైజు:1/8 క్రౌన్; వెల వెయ్యలేదు. పేజీలు:96 ప్రచురణ:పర్యావరణ కేంద్రం, రాజమండ్రి. ప్రతులకు:డా.పతంజలి శాస్త్రి, 46-12-18/2,దానవాయిపేట, రాజమండ్రి-533103; తూ.గో.జిల్లా.**

నిజం చెప్పాలంటే ఈరోజు భారత దేశం అనేక కాలుష్యాలతో మగ్గిపోతున్నది. జలకాలుష్యం, వాతావరణ కాలుష్యం, శబ్దకాలుష్యం, వాయు కాలుష్యం-వంటివెన్నో ఈ కాలుష్యాల సామ్రాజ్యంలో ఎంతో నష్టాన్ని కలిగిస్తున్నాయి. 'హిమోస్' హోలెండ్ వారి సహాయ సహకారాలతో పర్యావరణం గురించి పరిచయ గ్రంథంగా రాజమండ్రి వాస్తవ్యులైన తల్లావఝుల పతంజలిగారు తన సంపాదకత్వంలో ఈ గ్రంథాన్ని ప్రకటించారు. గ్రంథ రచయితైన శివాజీ బొమ్మలు కూడా వేసి దీనికి నిండుదనాన్ని తీసుకురావడం ఆనందించదగ్గ విషయం.

ముఖ్యంగా హైస్కూలు విద్యార్థుల్ని దృష్టిలో పెట్టుకుని శివాజీగారు ఈ 'మొలక' గ్రంథాన్ని రాసారు. సంపాదకులైన పతంజలిగారు సులభమైన తెలుగులో రాయించడంలో జీవావరణానికి సంబంధించిన కొన్ని ప్రధాన సమస్యల్ని, వాటి పరిష్కారాల్ని ఈ పుస్తకంలో చర్చించే ప్రయత్నం చేయించినట్లు దాన్ని చదివితే బోధపడుతుంది.

ప్రతి ఊళ్ళో వేప, కొబ్బరి, రావి, మామిడి, సాల ఇంకా వేరుజాతి చెట్లు పెంచడం చేత పచ్చదనంతోబాటు, పరిశుభ్రమైనగాలి లభిస్తుందనడం కూడా యదార్థం అని ఋజువు చేస్తారు రచయిత. సహజ వనరులు నశించకుండా, నీరు కలుషితం కాకుండా, గాలి కలుషితం కాకుండా ఎటువంటి జాగ్రత్తలు పాటించాలో ఈ గ్రంథం వివరిస్తుంది.

★

## శ్రీకృష్ణదేవరాయ

(ఇంగ్లీషు)

రచయిత: అడపా రామకృష్ణారావు

సైజు:1/8డెమ్మీ, వెల:15రూపాయలు, పేజీలు:93. ప్రతులకు:'స్వాతి' మందిర్‌వ్ మార్గ్, న్యూఢిల్లీ-110001 23A/44 X, డైమండ్ హార్బర్ రోడ్, కలకత్తా-700053 గుణ బిల్డింగ్స్, 304-305 అన్నా శాలై, తేనాంపేట, చెన్నై-18

ఈ పుస్తకంలో ★ The Royal Poet ★ The Auspicious Dream ★ Facts of love ★ Noteworthy Achievement అనే నాలుగు భాగాల్లో విషయం సూచించబడింది. ముందు మాటల్లో రచయితే Historical back ground తో చెప్పిన అంశాలు పుస్తకంలో ఆంతర్యాన్ని వెల్లడించేవిగా ఉన్నాయి. రామకృష్ణారావుగారు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పనిచేసి విశ్రాంతి తీసుకుంటున్న వ్యక్తి. సమయం ఖాళీగా ఖర్చుచేయకుండా 'దేశ భాషలందు తెలుగు లెస్స' అన్న రాయలవారిని గూర్చి, ఆయన రాసిన 'ఆముక్త మాల్యద' ప్రబంధం గురించి తాను గ్రహించిన అంశాలు చెప్పే ప్రయత్నం చెయ్యడం ఆనందించదగ్గ విషయం.

శ్రీకృష్ణదేవరాయలు చేసిన దండయాత్రలు, పొందిన విజయాలు, ఆయన భువన విజయంలో అలంకరించిన అష్టదిగ్గజకవులు గురించి, వారి సాహిత్య సేవ గురించి ఆంగ్లభాషలో చక్కగా వివరించే ప్రయత్నం చేసారు. రెండవ అధ్యాయంలో 7వ శతాబ్ది ముచ్చట్లు కొన్ని చోటు చేసుకున్నాయి.

అంతిమ అధ్యాయంలో ఆనాడు ఉజ్జయినీ నగరం విద్యాకేంద్రంగా ఎంత వైభవంగా ఒప్పారిందో చెప్పారు. గ్రంథాంతంలో ముక్తిమార్గానికి దారి చూపే గ్రంథం 'ఆముక్తమాల్యద' అని రచయిత చెప్పడాన్ని బట్టి దాని ఔన్నత్యం పాఠకులకు విదితమౌతుంది.

**-డా. మంతెన**

★

వంటి ఆమె అందానికి అతను పూర్తిగా పాదాక్రాంతుడయ్యాడు.

చేసేది తప్పని తెలిసినా అతను మనోనిగ్రహం కోల్పోయాడు. అతను తమకంతో ఆమెను అల్లుకుపోయాడు. గంటలు నిముషాల్లా గడిచిపోతూన్నాయి.

వాన తగ్గింది. ఫ్యాన్ గాలికి ఆరిన బట్టలు వేసుకున్నాడు మాధవ్. హారికను మరోసారి దగ్గరకు తీసుకుని ముద్దాడి ''సారీ!'' అన్నాడు.

హారిక అతని అరచేతిని ముద్దాడి ''మిమ్మల్ని లోపలకు ఆహ్వానించినప్పుడు నాకే దురుద్దేశమూ లేదు. జరిగిన దాంట్లో నా తప్పూ ఉంది. మీరే క్షమించాలి'' అంది.

అతను స్కూటర్ స్టార్ట్ చేస్తూ ''ఈ వాన రాత్రి చాలాకాలం గుర్తుంటుంది'' అన్నాడు. హారిక సిగ్గుపడుతూ ''థేంక్యూ అండ్ గుడ్ నైట్'' అంది. అతనామె దగ్గర సెలవు తీసుకున్నాడు.

మాధవ్ ఇల్లు చేరాడేగాని ఆ రాత్రి చాలాసేపటి వరకు నిద్రపట్టలేదు. అతని కనుల ముందు హారిక....మనసులో హైమ మెదులుతూనే ఉన్నారు.

అతనికి నెల క్రితం జరిగిన పెళ్ళి చూపుల సంఘటన జ్ఞాపకం వచ్చింది.

మాధవ్ తల్లిదండ్రులతో హైమను చూడ్డానికి వెళ్ళాడు. ఆ అమ్మాయి అతనికి బాగా నచ్చింది. అందాన్ని మించిన స్వరం ఆమెది. సంగీతంలో ప్రావీణ్యముంది. అద్భుతంగా పాడింది. ఆమె అందాన్ని వీక్షిస్తూ...గానం వింటే స్వర్గంలో విహరించిన అనుభూతి కలిగింది.

ఫార్మాలిటీస్ అయ్యాక హైమ, మాధవ్‌తో ''మీతో ఓ నిముషం మాటాడాలి'' అంది. మాధవ్ ఆమెతో పెరట్లోకి నడిచాడు. అక్కడ పూలపాదుల దగ్గర కుర్చీవేసి కూర్చోబెట్టింది హైమ. ఆమె ఏదో చెప్పడానికి సంకోచిస్తున్నట్లు గ్రహించిన మాధవ్ ''ఫర్లేదు చెప్పండి'' అన్నాడు.

> **హారిక హృదయంలో అలజడి పెరిగింది. ఒక చిలిపి తలపు క్షణంలో తనువంతా విషంలా పాకింది. బయట లోన..చల్లగాలి..చీకటి..సరసన అందమైన యువకుడు..ఆమె కోరికను నిగ్రహించుకోలేక సోఫాలోంచి పైకి లేచింది.**

హైమ నోరు విప్పింది. ''నేనో తప్పు చేసాను. ఒక ఫ్రెండ్‌తో శారీరకంగా కలిసాను. చేస్తున్నది తప్పని తెలిసినా ఆ బలహీన క్షణాన అలా జరిగిపోయింది. ఇది మీ దగ్గర దాచి జీవితాంతం గిల్టీ ఫీలింగ్‌తో బాధపడ్డం కంటే..పెళ్ళికిముందే నిజం చెప్పటం నయమని చెప్పేస్తున్నాను. నా తప్పును క్షమించగలిగితేనే నా మెడలో మూడు ముళ్ళు వేయండి.''.

మాధవ్ ఆమె కనుల లోతుల్లోకి చూసాడు. పశ్చాత్తాప భావం ఆమె కన్నుల్లో సుస్పష్టంగా కనిపించింది. అతనామెకి ఏం సమాధానమీయలేదు.

మౌనంగా అక్కడ నుంచి బయలుదేరిపోయాడు.

ఎంతగా ఆలోచించినా ''హైమ చేసింది తప్పు. ఆ తప్పు కప్పిపుచ్చుకోవడానికి తెలివిగా డ్రామా ఆడుతున్నది. లేకపోతే చేసేది తప్పని తెలిసినప్పుడు ఆమాత్రం కంట్రోల్ చేసుకోలేదా?'' అనుకున్నాడు మాధవ్.

తప్పు చేసే ఉద్దేశ్యం లేకపోయినా పరిసరాలు..పరిస్థితులు..ఒక్కొక్క క్షణం మనిషిని ఎంతగా ప్రలోభపెడతాయో....ఎంత బలహీనుణ్ణి చేస్తాయో...అతను ప్రాక్టికల్‌గా తెలుసుకున్నాడు.

మాధవ్ మనసులోని ఆలోచనలు ఓ రూపం దాల్చాయి. అతను అప్పటికప్పుడు హైమకు ఉత్తరం వ్రాసాడు.

''ప్రియమైన హైమకు-సాగరమధనంలో హాలాహలం...ఆ తరువాతే అమృతం సిద్ధించాయి. నీ జీవితంలోనూ అదే జరిగింది. తప్పుచేసిన భావనను ఇంతవరకూ హాలాహలంలా భరించావు. ఇక ముందు నీకంతా అమృతమే! నీతో జీవితం పంచుకోవడానికి నేను సిద్ధంగా ఉన్నాను-మాధవ్.''

అంతటితో అతని హృదయంలోని హాలాహల జ్వాల చల్లారింది. అమృతం అందుకునే క్షణం కోసం నిరీక్షణ మొదలయింది. ★